

www.cinemaabazar.com

# సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | ఆదివారం 12- జనవరి- 2025















# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper





ఎడిటర్: చిక్కవరపు రాంబాబు Cell: 8019014080 rambabumediahouse@gmail.com ఆదివారం 12- జనవరి- 2025

## క్లైమాక్స్ చాలా సర్ ప్రైజ్ చేస్తుంది. అందరూ ఎంజాయ్ చేస్తారు: విక్టరీ వెంకటేష్



విక్టరీ వెంకటేష్, డైరెక్టర్ అనిల్ రావిపూడి, మరియు శ్రీ వెంక టేశ్వర క్రియేషన్స్ బేనర్ కల యికలో రూపొందిన ఈ చిత్రం జనవరి 14, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతోం ది. మోస్ట్ సక్సెస్‌ఫుల్ బ్యానర్‌లో శిరీష్ ఈ సినిమాను గ్రాండ్‌గా నిర్మిం చారు. హీరోయిన్స్‌గా మీ నాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ ముఖ్య పాత్రల్లో కనిపించబోతు న్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, ఇప్పటికే విడు దలైన పాటలు సెన్సేషన్ క్రియే ట్ చేశాయి, ముఖ్యంగా "గోదా రి గట్టు" పాటకు 85 మిలియన్ల వ్యూస్ రాగా, మిగతా పాటలకూ మంచి స్పందన వచ్చింది. ఈ చిత్ర కథలో ఎక్స్-కాప్ పాత్రలో వెంకటేష్ కనిపించనుండగా, క్లైమాక్స్ ప్రత్యేకంగా ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. సినిమాలో హాస్యానికి, కుటుంబ అనుబం ధా లకు పెద్దపీట వేశారు. దర్శ కుడు అనిల్ రావిపూడి మాట్లా డుతూ, వెంకటేష్‌తో తమ మూడ ర్ హిట్ కాంబినేషన్ ఈసారి మరింత వినోదాత్మకం గా ఉంటుందని తెలిపారు. వెం కటేష్ తన పాత్ర గురించి మాట్లాడుతూ, "ఇది నా కెరీర్‌లో మరో సంక్రాంతి హిట్ అవు తుందనే నమ్మకం ఉంది. ప్రామిసింగ్ కథ, ఫ్రెష్ హ్యూ మర్, ఎమోషనల్ ఎలిమెంట్స్ అన్ని కలసి కుటుంబ ప్రేక్షకు లను తప్పకుండా మెప్పిస్తాయి," అని తెలిపారు. సినిమా షూటిం గ్‌ను కేవలం 70 రోజుల్లో పూర్తి చేయడం టీమ్ హైలైట్‌గా చెప్పుకుంటోంది. 'సంక్రాంతికి వస్తున్నాం' ఫ్యామిలీ ప్రేక్షకుల కోసం పండుగ సందర్భంగా తగిన ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించనుంది.

## సంక్రాంతికి 'డాకు మహారాజ్' సందడి



నందమూరి బాలకృష్ణ నటిం చిన భారీ బడ్జెట్ యాక్షన్ ఎం టర్‌టైనర్ 'డాకు మహారాజ్' సం క్రాంతి కానుకగా జనవరి 12, 2025న ప్రపంచవ్యాప్తంగా విడు దల కానుంది. బాబీ కొల్లి దర్శ కత్వంలో రూపొందిన ఈ చి త్రాన్ని సితార ఎంటర్‌టై న్‌మెం ట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య భారీగా నిర్మిం చారు. థమన్ అందిం చిన సం గీతం ఇప్పటికే సెన్సేషన్ క్రియే ట్ చేసింది. ప్రగ్యా జైస్వా ల్, శ్రద్ధా శ్రీనాథ్ కీలక పాత్రల్లో నటిం చగా, బాబీ డియోల్, ఊ ర్వశి రౌతేలా, చాందిని చౌదరి కూడా ముఖ్య పాత్రల్లో మెరి స్తున్నారు. ట్రైలర్‌కు అద్భుత మైన స్పం దన లభించింది. డీఓపీ విజయ్ కన్నన్ అందిం చిన విజువల్స్, ఆర్ట్ డైరెక్టర్ అవినాష్ రూపొం దించిన ప్రత్యే కమైన ఆయు ధాలు సినిమా ప్రత్యేక ఆకర్ష ణలు. రాజస్థాన్ ఎడారుల్లో షూ టింగ్ చేసిన ఈ చిత్రంలో బాలకృష్ణ గారు డూప్ లేకుండా అత్యంత సాహసోపే తమైన సన్నివేశాలు చేశారు. నిర్మాత నాగవంశీ గారి అనుభ వం, బాబీ కొల్లి గారి కథానా యక తతో 'డాకు మహారాజ్' హాలీవు డ్ స్థాయి విజువల్స్, పవర్‌ఫుల్ కథతో ప్రేక్షకులను ఆకట్టుకో వడం ఖాయం.

## స్ప్లాష్ కలర్స్ మీడియా, అలీనియ అవిజ్ఞ స్టూడియోస్ &సెటిల్ కింగ్ ప్రొడక్షన్ నెం: 1



స్ప్లాష్ కలర్స్ మీడియా, అలీని య అవిజ్ఞ స్టూడియోస్, సెటిల్ కింగ్ ప్రొడక్షన్ బ్యానర్లపై నిర్మి తమవుతున్న ఈ చిత్రానికి ఘంటసాల విశ్వనాథ్ దర్శక త్వం వహిస్తున్నారు. అశ్రిత్ రెడ్డి, ఆదర్శ్ పుందిర్, ప్రియాంక సింగ్ ప్రధాన పాత్రల్లో నటిస్తు న్నారు. టెక్నాలజీ, ఎమోషన్, లింగ సమానత్వంపై కామెడీతో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రియాంక సింగ్ తన పాత్ర ఎంతో ప్రత్యేకమైందని, ప్రాజెక్ట్ అందరికీ నచ్చుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. 2025లో విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా శరవే గంగా షూటింగ్ పూర్తి చేసుకు ంటోంది.



## చొక్కా గుండీలు విప్పి రకుల్ రచ్చ

## హాలీవుడ్‌కు దీటైన సాంకేతికత




హైదరాబాద్‌లో కల్పర వీఎఫ్ ఎక్స్ అండ్ ఏఐ టెక్నాలజీ సంస్థ ను డాక్టర్ మల్లీశ్వర్ లాంచ్ చేశారు. ఈ కార్యక్రమానికి హరీష్ రావు, శ్రీనువైట్ల, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ డైరెక్టర్ వం దన తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీఎఫ్ఎక్స్, ఏఐ టెక్నాలజీ తెలు గు చిత్ర పరిశ్రమకు మేజర్ సపోర్ట్ అందిస్తుందని, ఇలాంటి టెక్నాలజీ వల్ల చిత్ర బడ్జెట్ తగ్గడంతో పాటు విజువల్స్ ఆక ర్షణీయంగా ఉంటాయని అన్నా రు. మల్లీశ్వర్ మాట్లాడు తూ హాలీవుడ్ టెక్నాలజీని తెలుగు చిత్ర పరిశ్రమకు చేరువ చేస్తామని తెలిపారు.